క్లుప్తంగా

న్యాయ చైతన్య సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ రాంబాబు

మధిర: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మధిరలోని కేవీఆర్ ఆస్పత్రిలో శుక్రవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ కోట రాంబాబు, న్యాయవాదులు గంధం శ్రీనివాసరావు, పుట్టా శ్రీనివాసరావు పాల్గొని న్యాయపరమైన అంశాలపై ఆస్పత్రికి వచ్చిన వారికి అవగాహన కల్పించారు. అలాగే, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఈసమావేశంలో న్యాయ సేవా అధికార సంస్థ అధికారి సూర్యనారాయణ, మహిళా మండలి సభ్యురాలు సుజాత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దళితులు రాజకీయంగా ఎదగాలి

బోనకల్: దళితులు రాజకీయంగా ఎదగాలని బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు కోటపర్తి సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రావినూతల గ్రామంలో ఎస్సీమోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024లో బీజేపీ అధికారంలోకి రావడమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 13న ఖమ్మంలో నిర్వహించే బైక్ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 8న ప్రధాని మోదీ వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు సురేష్, వీరస్వామి, కోటేశ్వరరావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, రవి, పృథ్వీరాజ్, బీజేపీ మండలాధ్యక్షుడు అప్పారావు, తిరుపతిరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు పండుగ సామగ్రి అందజేత

కొణిజర్ల: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దిద్దుపూడిలో 70 కుటుంబాల ముస్లిం సోదరులకు టీడీపీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్‌రావు, సేమియా ప్యాకెట్లు, పంచదార వితరణ చేశారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సైదులు, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, మరియదాసు, సైదులు, సుభాని, జానీపాషా, హాజీ బాబా, మీరా సాహెబ్, బాబావలీ, జానీమియా, ఖాసీమ్, సైదా, జానీ, యాకూబ్ మియా పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



ప్రథమ బహుమతి అందుకుంటున్న విజయవాడ జట్టు

తల్లాడ: తెలంగాణా – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. గురువారం అర్ధరాత్రి వరకు జరిగిని కబడ్డీ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో విజయవాడ–ప్రకాశం జట్లు తలపడ్డాయి. ప్రకాశం జట్టుపై విజయవాడ గెలుపొందడంతో మొదటి బహుమతి రూ.60వేలు, షీల్డు అందించారు. ద్వితీయ బహుమతి ప్రకాశం జట్టు గెలువగా రూ.40 వేలు షీల్డు అందించారు. ఫైనల్ మ్యాచ్ క్రీడాకారులను మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు పరిచయం చేసుకున్నారు. స్వామివారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించారు.

బస్టాండ్లలో ఫ్రిజ్‌ల ఏర్పాటు

మధిర: టీఎస్ఆర్టీసీ మధిర డిపో పరిధిలోని మధిర, వైరా, తల్లాడ బస్టాండ్లలో వాటర్ కూలర్లు, కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందని మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం తెలిపారు. శుక్రవారం వాటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు వేసవికాలంలో ప్రయాణికుల సౌకర్యం కోసం ఉచితంగా చల్లటి మంచినీటి సౌకర్యం, ప్రయాణికులు కూర్చోవడానికి సౌకర్యవంతమైన కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కిసాన్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

కల్లూరు: గ్రామీణ ప్రాంతం నుంచి కిసాన్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కల్లూరులో జరిగిన కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, వెంకటకృష్ణ, బాలకృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

యేసు బోధనలు అనుసరణీయం

గుడ్ ఫ్రైడే వేడుకలను నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో క్రైస్తవులు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు యేసు క్రీస్తు సిలువను మోస్తూ.. ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని సిలువని మోసి అందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చిలో ఫాదర్లు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు సందేశాన్ని వివరించారు. యేసు శిలువ వేసిన రోజున గుడ్‌ఫ్రైడే జరుపుకుంటామని, యేసు బోధనలు అనుసరణీయమని, శాంతియుత సమాజం కోసం తన రక్తాన్ని చిందించిన యేసుక్రీస్తు జీవితం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరాలో శిలువ మార్గ ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు



కల్లూరు: ర్యాలీలో శిలువ వేయబడిన తీరును ప్రదర్శిస్తున్న క్రైస్తవులు



మధిర: సిలువ మోస్తున్న క్రైస్తవులు



కల్లూరురూరల్: పెద్దకోరుకొండిలో..



వైరారూరల్: యేసు వేషధారణలో..



కారేపల్లి: ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కొణిజర్ల: శిలువ మోస్తున్న బానోత్ విజయాబాయి



సత్తుపల్లిటౌన్: శిలువ మోస్తున్న డాక్టర్ మట్టా దయానంద్



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో శిలువ మోస్తున్న ఫాదర్ ఆంథోని



బోనకల్: రావినూతలలో..



పెనుబల్లి: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న సంఘస్తులు



ఏన్కూరులో..



తల్లాడలో..



చింతకాని: శిలువ మోస్తున్న ఫాదర్ సంపత్



ముదిగొండలో..



వైరారూరల్: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

రాత్రికి రాత్రే ప్రైవేట్ చిట్ కార్యాలయం తరలింపు

మధిర: మధిరలోని రైల్వే అండర్ బ్రిడ్జి సమీపాన కొనసాగుతున్న ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్ కార్యాలయాన్ని గురువారం అర్ధరాత్రి మరోచోటకు తరలించారు. ఇటీవల చిట్‌ఫండ్ యాజమాన్యం ఖాతాదారులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో పలువురు ఆందోళనకు దిగారు. దీంతో చిట్‌ఫండ్‌ను పూర్తిస్థాయిలో మూసివేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే తొలిదశగా అండర్ బ్రిడ్జి సమీపం నుంచి జిలుగుమాడు సమీపంలోని సాయినగర్ కాలనీకి అర్ధరాత్రి సమయాన ఫర్నీచర్, సామగ్రిని తరలించడం చర్చనీయాంశంగా మారింది.

12న జాబ్‌మేళా

మధిర: హెటిరో కంపెనీలో పలు ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 12న మధిరలో జాబ్‌మేళా ఏర్పాటుచేశారు. స్థానిక శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా మొదలవుతుందని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలిపారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీతో పాటు ఐటీఐ పూర్తిచేసిన వారు అర్హులని, ఆసక్తి కలిగిన వారు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

కమ్యూనిస్టులతోనే ఉజ్వల భవిష్యత్

బోనకల్: కమ్యూనిస్టులతోనే దేశానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీపీఎం, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు చింతలచెర్వు కోటేశ్వరావు, తోట రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 9న హైద్రాబాద్‌లో జరగనున్న ఉమ్మడి సమావేశానికి మండల స్థాయి నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు అనుసరించే విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు దొండపాటి నాగేశ్వరరావు, యంగల ఆనందరావు, కొమ్ము శ్రీనివాసరావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

సత్తుపల్లి: సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీఆర్ పిలుపు మేరకు 8న కొత్తగూడెంలో నిర్వహించే ధర్నాను సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సత్తుపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సింగరేణి యూనియన్ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలబడుతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం కుట్ర చేస్తూ తెలంగాణాలోని సత్తుపల్లి బ్లాక్–3, శ్రావణపల్లి, పెనగడప గనుల వేలం కోసం నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. వేలంతో సంబంధం లేకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావు, వాసు, అంకమరాజు, మౌలాలీ, హరికృష్ణారెడ్డి, శంకర్‌రావు, బాలాజీరెడ్డి, పవన్, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.



సత్తుపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

అభయాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర..

కల్లూరు రూరల్: మండలంలోని గనియాతండా గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామారావు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రఘు, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మణరావు, రామకృష్ణ, జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగురవేయాలి

తల్లాడ/పెనుబల్లి: తెలంగాణాలో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జరిగిన సన్నాహక సమావేశంలో, పెనుబల్లిలోని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బి.నరసింహారావు గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో 8న జరగనున్న భారత ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణాలో విద్యార్థులకు విఘాతంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఆ తప్పును కప్పి పుచ్చుకొనేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై తప్పుడు కేసులు బనాయిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజక వర్గ కన్వీనర్ భాస్కర్ని వీర్రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, నాయుడు రామారావు, నున్నా మిత్రా, గాదె కృష్ణారావు, నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్ర, నియోజకవర్గ కన్వీనర్ బాస్కర్ని వీరం రాజు పాల్గొన్నారు.

ముగిసిన అంకమ్మతల్లి తిరునాళ్లు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లిలో శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్లు శుక్రవారంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. గత ఆరు రోజులుగా భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోతురాజు వేషధారణలు, మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో ఆలయ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఉదయం 9 గంటలకు బద్దెగొర్రె, చంద్రపట్నం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అకమ్మతల్లిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, గాదె చెన్నారావులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సత్తుపల్లిరూరల్: అంకమ్మతల్లి ఆలయం ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అన్నారుగూడెంలో కుంకుమ పూజ



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమమ్మ జాతర సందర్భంగా శుక్రవారం కుంకుమపూజ నిర్వహించారు. అర్చకులు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. అన్నదానాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వర్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీపీ శ్రీనివాసరావు, నిర్మల, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు, రైతు బంధు మండల కన్వీనర్ వెంకట్‌లాల్, కోటారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, దేవేందర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ విచారణ చేపట్టాలి

పెనుబల్లి: తెలంగాణలో వరుసగా పేపర్ల లీకులపై సీబీఐ, సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలంటూ వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో టీ సేవ్ పేరుతో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం రాత్రి వియంబంజర్ రింగ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు వైఎస్ఆర్ టీపీ నాయకులు పేపర్ల లీకేజీలను అరికట్టాలని కాగడాల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గడిపల్లి కవిత, జెన్నారెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పొంగులేటి క్యాంపు కార్యాలయం ప్రారంభం

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ సమీపాన మధిర–విజయవాడ వెంట ఏర్పాటుచేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని శనివారం ప్రారంభించనున్నారు. కార్యాలయాన్ని మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈమేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వరెడ్డితో పాటు జెడ్పీటీసీ శీలం కవిత, నాయకులు శీలం వెంకట్రామిరెడ్డి, బుర్రా నారాయణ, గూడూరు రమణారెడ్డి కోరారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు సమీక్ష

కారేపల్లి: ఈ నెల 11న చీమలపాడు గ్రామంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎంపీపీ మాలోత్ శకుంతల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో సమీక్షించారు. పలు గ్రామాల్లో నిర్వహించే సమ్మేళనాలను కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నాయకులు సత్యనారాయణ, పిచ్చయ్య, బన్సిలాల్, ఐలయ్య, ధరావత్ పాండ్యా నాయక్, పుల్లారావు, ప్రసాద్, కోటి, సర్పంచ్‌లు మౌనిక, కిషోర్, కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సామూహిక లక్ష్మీగణపతి హోమం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరులోని శ్రీజ్ఞానసాయి దేవాలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో వేద పండితులచే సామూహిక లక్ష్మీగణపతి, దత్త హోమములు నిర్వహించారు. ఈ హోమాలు జరినంతసేపు అఖండధుని వెలిగేలా ధునికి ప్రాముఖ్యత ఇచ్చారు. 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం సాయం సంధ్యా హారతి, రాత్రి 9 గంటలకు సాయినాథునికి శేజారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ఆలయ కమిటీ బాధ్యులు బొమ్మారెడ్డి కేశవరెడ్డి, కొప్పుల నరేందర్‌రెడ్డి, కణమతరెడ్డి కేశవరెడ్డి, డి.చంద్రశేఖర్‌రెడ్డి, జె.వి.రమణ, రాము కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



వైరా: నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్



సత్తుపల్లి: ఇఫ్తార్ విందులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, తదితరులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. వైరాలోని ఎస్‌వీఎస్ గార్డెన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై ప్రార్థనలు నిర్వహించారు. వైరా ఏసీపీ రహమాన్ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్ రత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, లాల్‌మహ్మద్, రవి, సక్కుబాయి, విశ్వేశ్వరరావు, కృష్ణ, సత్యంబాబు, నాగేశ్వరరావు, రామారావు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్ మసీద్‌లో..

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్‌నగర్ మసీద్‌లో విజయసాయి ధ్యాన మందిర్ ట్రస్ట్ బాధ్యులు వీరిశెట్టి సురేష్, పివి కృష్ణారావు, రామిశెట్టి కృష్ణల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీలు ప్రారంభించారు. ముస్లింలకు ఇఫ్తార్ విందు హిందువులు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట అబ్దుల్ రహీం, కార్యదర్శి హమీద్, కోశాధికారి యాకూబ్‌పాషా ముస్లింలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి గరుడోత్సవం

ముదిగొండ: మండలంలోని అమ్మపేటలో గట్టుపై స్వయంభుగా వెలసిన శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి వారి తిరుకల్యాణం అనంతరం శుక్రవారం గ్రామంలో తిరువీధులలో స్వామివారి రథంపై ఘనంగా గరుడోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రభాతసేవ, బిందెతీర్థం, విశేషస్నపన, సహస్రనామార్చన, నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాలను అమ్మపేట, వల్లాపురం గ్రామాల్లో ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శేషాచార్యుల ఆధ్వర్యంలో వెంకటరమణాచార్యులు, పద్మనాబాచార్యులు, పవనాచార్యులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల భక్తులు స్వామివారి గరుడోత్సవ ఊరేగింపులో పాల్గొని, కోలాట భజనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెల్లి బూబేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు తాటికొండ విజయ తదితరులు పాల్గొన్నారు.



అమ్మపేటలో స్వామివారి ఊరేగింపు..

అటెన్షన్ ప్లీజ్



మ్యాన్‌హోల్స్‌తో ప్రమాదమే..!

ముదిగొండ కేంద్రంలోని బీసీ కాలనీ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న మంచినీటి మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రహదారికి పక్కనే అన్ని నివాస గృహాలు ఉండడంతో చిన్నారులు తరచూ ఆటలాడుకుంటుంటారు. ఆదమరిచి ఆడుకునేటప్పుడు అందులో పడే అవకాశం ఉంది. ఇటీవల ఈ మ్యాన్‌హోల్‌లో ఓ చిన్నారి పడి గాయలపాలైంది. సంబంధిత అధికారులు గేటువాలులో చెత్తా చెదారం లేకుండా చూడటమే కాకుండా వాటిపై మూతలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



– ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : సంపత్, పంచాయతీ కార్యదర్శి, ముదిగొండ
సెల్ నంబర్ : 8790817404